# ముసలమ్మ ఆస్తి



శ్రీ శివరామం.

కావమ్మగారికి మూర్ఛరోగం అంకురించిన ఏడాదినుంచీ ఒక్కటే బెంగ: ఇదివరలో జ్ఞానం వచ్చాక తాను చూసినవి ఏడు పుష్కరాలు మాత్రమే; ఎనిమిదవది చూడడం పడుతుందా లేదా అని.

తాళం కట్టించుకున్న కావడిపెట్టెతో, పాత పాటల పుస్తకాల మూటలతో, చినుగు కొంత పరిచిన నులకమంచంతో అలంకరించిన వీధిగది లిన హాళ్ళ-భస్తాల్లో ఉంచుకుని ఎప్పుడూ అక్కడే ఆలోచిస్తూ కూచుంటుందామె. అన్ని వైపులా అతికి ఆగదిలోనే పాతిపెట్టిన ఇత్తడి పెట్టెమీదే ఆమె ధ్యానం అంతా అని పుకారు, మరి.

కావమ్మగారి సంతానాని కంతకీ ఖర్చు లన్నీ పోను నికరం నిల్వ: కొడుకు బిడ్డ రాజమ్మా, కూతురుబిడ్డ కామశాస్త్రుర్లూ, వారిద్దరూ కన్న బుల్లితల్లీ. మెదడుకి లోటైన చురుకుతనం నాలిక కొసని మహాఆడుతూ ఉంటుంది రాజమ్మగారికి. బుల్లితల్లి మూడుమూర్తులా తల్లిపోలికే.

ఇక కామశాస్త్రుర్లు ఆకారం దగ్గరనుంచీ ఒత్తుగ్గానే. ఇక వై గౌరాపట స్కూలు వదిలి పెట్టడం ఏమిటి, మునిసిపల్ ఆఫీసులో గుమాస్తాగిరీ సంపాదించడం ఏమిటి,—నాటినుండీ ఏధవ్యాపకీలో పెద్ద కామశాస్త్రుర్లు, వయస్సులోనూ వాలకంలోనూ తప్ప, ఏలాటిమార్పూ లేకుండానే పెరుగుతున్నాడు. చదువుకునే రోజుల్లో ఏలాటి చొక్కాలు తొడిగాడో, నేడు కూడా అదేమాదిరి; అప్పుడు మాస్టర్లు కసిరినా తోడివిద్యార్థులు ఏడిపించినా ఏలాటి చూపు చూసేవాడో, ఇప్పుడు పై అధికార్లవంకగాని, ఇతర గుమస్తాల వంకగాని ఆచూపే చూస్తున్నాడు; కాని అప్పట్లో ఇంటికి రాగానే చేరదీసి బుజ్జగించే తల్లిప్రేమ వేచియుండేది, ఈనాడు అధికారం చెలాయించే భార్య కసిరికొడుతూ ఉంటుంది.

ఏలాటి ఆశలూ ఆసక్తులూ లేక నిష్కామయోగం ఆచరణలో పెడుతూ, ఇరవై ఐదేళ్ళ బండచాకిరీకి గాను ఛైర్మన్‌గారు రెండు రూపాయిలు ప్రామోషన్ ఇస్తామన్నారని గుమాస్తాలొక్కొక్కరే నవ్వకుండా చెప్పిన

టలతోనే బ్రహ్మానందపడ్డాడా మహావేశాంతి.

ఆఫీస్ వదిలీపదండం తోనే అమిత ఉత్సాహంతో ఈశుభవార్త కాస్తా భార్య చెవిని వెయ్యడానికి తహతహలాడుతూ ఇంటికి బయలుదేరాడు. గుమ్మంలో అడుగు పెట్టాడో లేదో రాజమ్మగారు తొందరతొందరగా ఎదురువచ్చి "రెండు ఘంటలాయి ముసలమ్మకు మూర్ఛ వచ్చింది; ఇంకా తెలివిరాలేదు" అనేసరికి, ఉత్సాహమూ ఉత్సాహాకారణమూ కూడా దిగజారి పోయినాయి ఆధైర్యశాలికి. తిన్నగా ముసలమ్మ గదిలోకి వెళ్ళి చూసేసరికి చైతన్యరహితంగ ఉన్న కామమ్మకి శరీరం పట్టెమంచం మీద వాల్తా పడి ఉంది. ఆ దృశ్యంతో ఉన్నపాటి కాస్తా ఇగుర్చుకు పోగా తెల్లపోయి చూస్తూ నిలబడ్డాడు శామశాస్త్రుర్లు.

"ఈ శుక్రాంతరంలో జీతం హెచ్చుకావాలని నేను అనుకుంటూనే ఉన్నాను. కుజదృష్టి గానే లేకపోతే రాజయోగం కాదటయ్యా!" అని వీథిలో నుంచే అరుస్తూ మిత్రుడికి జీతం హెచ్చుచేస్తారన్న వార్తవిని కాస్త పరామర్శ చేసి పోదామని వేంచేశారు ఆచార్లుగారు.

ఆ మహాపట్నంలో కల్లా తనకన్నా బుద్ధిమంతుడైన ఈ ఆచార్లుగారి ఒక్కరితోనే శామశాస్త్రుర్లు నేస్తం కడత. ఆచార్లుగారి యింట్లో కుళాయినీటికి పన్ను తగ్గించి కట్టడం శాస్త్రుర్లుగారి వంతు; శాస్త్రుర్లుగారి యింట్లో రొంపా ఇత్యాదయః రోగాలకి మాత్ర వేయడం ఆచార్లుగారి వంతు. ఈషరతుల్లో ఏర్పడ్డ వారిస్నేహం నేటికి కూడా, కించిత్తైనా తరగకుండా అలాగే సాగుతూంది.

శాస్త్రుర్లు ఆయన్ని చూడగానే ఒక్కసారిగా బొరుమన్నాడు; మిత్రుడి వాలకం చూసి ఆచార్లకూడా వెర్రిమొహం వెయ్యక తప్పింది కాదు. కొన్ని మూగగడియ లలాగే తిరిగి పోయిన అనంతరం, తాను వైద్యుడననీ నాడి చూడడం తెలుసుననీ స్ఫురణకు వచ్చింది ఆచార్లుగారికి – అదేనా రాజమ్మ జ్ఞాపకం చేశాక. "ఫరవా లేదు, మరేం భయపడకండి" అని గొంతుక సవరించుకుంటూ ధైర్యం చెప్పి, తిన్నగా ముసలమ్మ దగ్గరకు వెళ్ళాడు.

"ఏం! ఏం!" అని శాస్త్రుర్లు ఖంగారుగా అడగ్గా అడగ్గా, చెప్పడమా మానడమా అని షేక్స్పియర్ అయిపోయి, కొంతసేపు ఆగి, తలవాల్చుకుని "అంతా అయిపోయింది అని నెమ్మదిగా అన్నాడు ఆచార్లుగారు. "ఆ!" అని నిర్ఘాంత పోయాడు శాస్త్రుర్లు.

లోపలనుంచి ఎలావిన్నదో ఈమాట రాజమ్మగారు, వెంటనే మొహం ఆదోలా పెట్టివేసి తీరుబడిగా కూలబడి, రోదనం ప్రారంభించింది; కంటి కొసేనా చెమ్మగిలక పోయినా, శ్రుతి చెడకుండా, స్వరం మారకుండా, పరస తప్పకుండా రకరకాలుగా ఏడుపు అందుకొంది. బుల్లితల్లి కూడా డిటో.

వారిఏడుపుకి ఇరుగుపొరుగు వారందరూ మూగడం, వాళ్ళని చూసి ఆమె స్థాయి కొంచెం ఎగసం దోయడం, వాళ్ళు అప్పుడప్పుడే కీ॥శే॥ అయిన అవ్వగారిని శక్త్యనుసారంగా పొగుడుతూ ఆమె నోదార్చడానికి తంటాలుపడి చల్లగా ఎవరి దారిని వారు ఒక్కొక్కళ్ళే ఇళ్ళకి మళ్ళడం వగైరా కర్మకాండ యథాచారంగా సమాప్తం అయ్యే పర్యంతం రాజమ్మ అలా

ఏడుస్తూనే ఉంది. బుల్లెమ్మ అలా తల్లికి నకలుగానే ఉంది. కామ శాస్త్రుల్లు అలా వెర్రి మొహం పెట్టి కూచునే ఉన్నాడు. అంతకన్నా త్వాష్టంలాగ చూస్తూ నిలబడే ఉన్నాడు శ్రీమాన్ ఆచార్లు.

అంతా వెళ్లిపోవడంచూసి టక్ మని ఏడుపాపివేసి, "మరిలేవండి, బోలెడంత తంతు చేయవలసి ఉంది. కూచుంటే ఏం లాభం!" అని, సగ్గు జావలాగ అయి పోయిన భర్తని ఇవతలకి ఊడ్చుకు వచ్చింది రాజమ్మ. "పొద్దు పోయింది కదా ఇప్పుడింక ఏమి చేయగలము గనకను, తెల్లవారకుండా వస్తాను, మరి..." అంటూ ఆచార్లుగారు చల్లగా తప్పుకున్నారు.

కామశాస్త్రుల్లు మోకాళ్లమీద తలవాల్చుకుని ముసలమ్మగది కెదురుగా అరుగుమీద కూర్చున్నాడు, ఏమీ ఆలోచకుండా. రాజమ్మ ఇటుతిరిగి అటుతిరిగి, భర్త దగ్గిరకు వెళ్లి "చూడండీ, ఇదుగో, అలా దిగాలు పడితే ఏమిలాభం! ఇంట్లో ఎర్రని ఏగాని కూడా లేదుగదా ముందు సంగతి ఆలోచించక పోతే ఎలా" అంది.

"ఏం చేయమంటావు! ఇదివరకే ఊరినిండా బోలెడు అప్పులు. మళ్లి ఎవరినడిగేది?"

"మరి ఏమి చేయదలుచుకున్నారు?"

"ఏమీ తోచడం లేదు."

రాజమ్మ ఏమో ఆలోచిస్తూన్నట్టు నటించి, కొంచెం దగ్గరగావచ్చి, "అవును ఎవరి నడుగుతాం గనక......పోనీ ఓపని చెయ్యకూడదూ! ముసలమ్మ పాతిపెట్టిన పెట్టెలో ఏముందో చూడరాదూ!" అన్నది. రాజును ఖూనీ చెయ్యమన్న భార్యమాటకి మెక్‌బెత్ లా అయిపోయాడా మాటవినేసరికి శాస్త్రుల్లు. అసలా పెట్టిమాట మరిచిపోయాడో ఏమో - తెల్లపోయి చూస్తూ ఉంటే, "అలా చూస్తారేం, మతిపోయినట్టు! ఇంతకీ ఇంక ఆఆస్తిఅంతా మనదేగా. ఇందులో తప్పేముంది. అదీగాక ఆవిడకోసమే ఖర్చుపెడతాం గాని మనకేమేనా కావాలి గనకనా" అంటూ ఏవో సమాధానాలు చెప్పి ఎలాగో భర్తచేత ఒప్పించింది రాజమ్మగారు. ఆ నిశిరాత్రివేళ భార్యాభర్తలిద్దరూ కట్టుగా ఒక తవ్వుగోలా గుడ్డిలాంతరూ పుచ్చుకుని ముసలమ్మ గదిలోకి వెళ్లి, ఏనాడో మూల పాతిపెట్టిన ఇత్తడి పెట్టెపెల్లగించి బైటకు తీసుకు వచ్చారు.

ఒక్క పుష్కరం నుండి ఇటువంటి శుభ ముహూర్తంకోసం కాచుకు కూర్చున్న రాజమ్మ ఆక్షణంలో పొందిన ఆనందానికి మేరలేదు. ఇన్నాళ్లి తన స్వప్నాలూ తపస్సూ, నేటికి అనుభవంలోకి వచ్చి ఫలిస్తున్నాయి.

మనస్సులో ఇష్టంలేకపోయినా ఇంక ఎలాగా తప్పదుగదా అనే నిర్లిప్తతతో శాస్త్రుల్లూ; ఎంత ధనం నిజంగా కళ్లయెదట మెరుస్తుందో అనే ఆతురతతో రాజమ్మా; ఎలాఐతేనేమి, ఆపెట్టె బద్దలు కొట్టారు.

మూత తెరచి చూస్తురు గదా—కాసులూ లేవు మొహిరీలు లేవు కాని, కగ్గిపోయి కిలం ఎక్కిన నాలుగుదేవతా విగ్రహాలు మగ్గుతూ ఉన్నాయి ఆ ఇత్తడి పెట్టెలో. ఈ ఆస్తిని గురించేనే "నా అనంతరం నువ్వే తీసుకో తల్లీ! పాడు చేసుకోక జాగర్తతో పెట్టుకో" అని బుల్లితల్లిని ఒళ్లో కూర్చోపెట్టుకుని ముస

లమ్మ పాటలు పాడేది... ఈ ఆస్తైనా తనకి త్వరలో దక్కుతుందని సోది చెప్పి పాతచీర బహుమానం పుచ్చుకుంది, ఎరకల్ది... ఈపనికి రాని రాగిబొమ్మల కోసమేనా ఇన్ని ఏళ్లూ ఆముసలిదానికి రాజమ్మ అడ్డమైన చాకిరీ చేస్త? భార్యాభర్త లిద్దరూ నిర్ఘాంతపోయి, నోటిమాటేనా రాక, ఎంతసేపలా కూర్చున్నారో, ఒకరి మొహం వంక ఒకరు చూస్తూ, నిరాశతో....

---


**అదృష్టమిచ్చు తాయెత్తు** (మంత్రించి, గొప్ప క్రియలతో తయారుచేసినది) విచిత్ర శక్తిగల దీనిని ధరించుకొనిన, గొప్పవారిదయ, కార్యసిద్ధి, ధనలాభము, వ్యాపారవృద్ధి న్యాయస్థలములలో అనుకూలము, పరీక్షలో జయము, ఉద్యోగము చేకూరుట, అదృష్టము మొ॥ కలుగును. కష్టములను, గండములను తొలగించును. ఆరోగ్యము, బలము, తెలివి, అందము నిచ్చును. అనేకమందిచే మెప్పుపొందినది. రూ. 2—8—0 పంపిన దీనిని పంపెదము.

**ఇంద్రజాల మహేంద్రజాలము** ఈ గ్రంథములో ఇక్మసీగారడీ, హస్తలాఘవము, ఆంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, ధాతు వైద్యము, యంత్రములు, చీట్లపేక తమాషాలు, వినోదవిద్యలు, మనుష్యుని మాయముచేయుట, మామిడి చెట్టును పుట్టించుట, జీవముతో సమాధి యగుట, శరీరము లేని తలచేత మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రములున్నవి. దీనిచె మేజిక్ చేయగలరు. వెల రూ. 4—0—0.

పలుకువారు :—పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు, (గుంటూరు జిల్లా) అని వ్రాయుడు.

చాలకాలపుగి | మొదటిరకం | సాటిలేదు

బాద్‌షాహి

**రోమ సంహారి సబ్బు**

అందమయిన టిన్ను పెట్టెలో బిళ్లలు పెట్టి వున్నవి.

3 బిళ్లల పెట్టె కిమ్మతు ౧౨ అణాలు. ఖర్చులు ప్రత్యేకము

మంచి పరిమళము నిస్తుంది. ఎల్లప్పుడు దీన్ని వుపయోగించండి

సోలు ఏజంట్లు ;—

**C. C. MAHAJAN & CO.,**

**281 Jumma Masjid, BOMBAY 2**

మద్రాసు వర్తకులు :—

**జె. యం. సేట్**

260 చైనాబజారు రోడ్డు, మద్రాసు